1

నవతెలంగాణ

మనుగు తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం | జనవరి 02. 2025 | www.navatelangana.com

పేదలకు అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు, సామాజికవేత్త దీ.రావత్ హన్యానాయక్ బుధవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో రమాబాయి, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- ఐద్వా ఆధ్వర్యంలో స్వీట్లు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఐద్వా వన్ టౌన్ కార్యదర్శి మనుల అరుణ, టూ టౌన్ అధ్యక్షురాలు ఊర్మిల కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయా చర్చిలలో కేకులు, స్వీట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశంలో మహిళలు సగభాగంగా ఉండి అన్ని రంగాలలో రాణించి ఉన్నత స్థానాల్లో ఎదగాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం వారి అభివృద్ధికి ఐద్వా పని చేస్తుందని చెప్పారు. మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తుందన్నారు. మహిళా సంఘం బోలోపేతానికి మహిళలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

సేంద్రియ వ్యవసాయం వైపు, అడుగులు.. ఆరోగ్యానికి మెరుగులు

- గ్రామాల్లో పెరుగుతున్న సేంద్రీయ వ్యవసాయం
- సేంద్రియ వ్యవసాయంతో దీర్ఘకాల వ్యాధులకు దూరం
- జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పల్లెలు సస్యశ్యామలంగా ఉన్నాయంటే వ్యవసాయం కారణం. కొంతమంది రైతులు ప్రకృతి ఒడిలో సేంద్రీయ వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం, పర్యావరణ వ్యవసాయం, జీవ వ్యవసాయం అని కూడా పిలుస్తారు సమాజంలో 70 శాతం వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న వారు ఉన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు సైతం వ్యవసాయరంగం చుట్టూ రాజకీయాలు చేస్తున్నాయి..ఈ క్రమంలో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు సైతం కేవలం ఆదాయం కోసం మాత్రమే కాకుండా తమ ఆరోగ్యాలను సైతం రక్షించుకోవడానికి తాము చేసే. సేద్యంలో కొంతమేరకు (తిండి వడ్లు) కుటుంబానికి అవసరమైన ధాన్యానికి సేంద్రీయ వ్యవసాయం పెద్దపీట వేస్తున్నారు. ప్రకృతిలో ప్రతిదీ కలుషితమై ఆరోగ్యాలపై ప్రభావం చూపుతున్న క్రమంలో ఎక్కువ శాతం తినే తిండిపై కల్తీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. తినే తిండి పీల్చేగాలి కలుషితమైనప్పుడు దీర్ఘకాలిక వ్యాధులు రావడం సహజంగా మారుతుంది.ఈ క్రమంలో ఆదాయం కోసం ఎదురు చూడకుండా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు సైతం తమ ఇంటి కోసం ఉన్న భూమిలో కొంత భాగం సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారిస్తున్నారు. తమ ఇంటి వరకైనా సేంద్రియ వ్యవసాయం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో 14, 05,312 ఎకరాల్లో వరి సాగు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా యాసంగి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.2024-25 సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి జిల్లాలో 14, 05,312 ఎకరాల్లో వరి సాగు చేపట్టనున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కృష్ణ, మూసీ, పరివాహక ప్రాంతంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలతో భూగర్భ జలాలు పెరిగి బోర్ల ద్వారా సాగు చేసేందుకు రైతులు సమాయత్తం అవుతున్నారు.

ఉమ్మడి నల్లగొండ. జిల్లాలో సాగుకు ఎకరాల్లో అంచనా ఇలా



నల్లగొండ.5, 83,620,సూర్యాపేట.5, 02,372, యాదాద్రి భువనగిరి 3,19,320 ఉమ్మడి జిల్లాలోని చాలా గ్రామాల్లో 50 శాతానికి పైగా నాట్లు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులుముందస్తుగా విత్తనాలు అందుబాటులో ఉంచారు.

సేంద్రియ వ్యవసాయం ఇలా

సహజంగా లభించే, కంపోస్ట్ ఎరువు వంటి కృత్రిమమైన ఇన్‌పుట్‌ల వినియోగాన్ని నొక్కిచెప్పే వ్యవసాయ వ్యవస్థ పచ్చి ఎరువు, ఎముకల భోజనం, పంటభ్రమణం, సహచర నాటడం, మిశ్రమ పంట క్రిమి మాంసాహారుల పెంపకం వంటి జీవసంబంధమైన పెస్ట్ నియంత్రణ పద్ధతులు కూడా ప్రోత్సహించబడ్డాయి. సేంద్రియ వ్యవసాయాన్ని "సుస్థిరత, నేల సంతానోత్పత్తి, జీవవైవిధ్యాన్ని పెంపొందించడం కోసం కృషి చేసే సమగ్ర వ్యవసాయ వ్యవస్థగా నిర్వచించవచ్చు, అయితే అరుదైన మినహాయింపులతో, సింథటిక్ పురుగుమందులు, యాంటీబయాటిక్స్ , సింథటిక్ ఎరువులు, జన్యుపరంగా మార్పు చెందిన జీవులు, పెరుగుదల హార్మోన్లను నిషేధిస్తుంది. ఈ తరహా వ్యవసాయం మనదేశంలో.కొన్ని రాష్ట్రాలు,ప్రముఖంగా ఆంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్,గుజరాత్, కేరళ, జార్ఖండ్, ఒరిస్సా, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఛత్తీస్ ఘడ్, తెలంగాణ, మేఘాలయ ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయంలో ముందంజలో ఉన్నాయి

గ్రామాల్లో పెరుగుతున్న సేంద్రీయ వ్యవసాయం..

విచక్షణరహితంగా రసాయన ఎరువులు, పురుగు మందులు,ఇతర హానికారక రసాయనాల వాడకం పెరిగి ప్రకృతివనరుల దుర్వినియోగమై భూసారం తగ్గడంతో పాటు భూమి నిర్వీర్యంగా తయారవుతోంది.ప్రకృతిలో వాతావరణం, నీరు, ఆహార కాలుష్యానికి కారణమవుతోంది. ఈ క్రమంలో సంపాదించిన డబ్బులు సగానికి పైగా వైద్యానికి ఖర్చు చేయాల్సిన పరిస్థితుల్లో ప్రస్తుతం వస్తున్న దీర్ఘకాలిక వ్యాధులను అరికట్టుకునేందుకు రైతులు సైతం పండించే పంటలో దిగుబడి రాకపోయినప్పటికీ , తమ ఇంటి వరకైనా వడ్లను సిద్ధం చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు సైతం రైతులను సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచనలు ఇస్తూ శిక్షణలు చేపట్టారు.పూర్తిస్థాయిలో సేంద్రీయ వ్యవసాయం జరగపోయినప్పటికీ కొంతమేరకు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగవుతుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

సేంద్రీయ వ్యవసాయంతో దీర్ఘకాల వ్యాధులకు దూరం

జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్



రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయంతో చేపట్టిన వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం వల్ల దీర్ఘకాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. సేంద్రీయ వ్యవసాయంతో ఖర్చు తక్కువవు తుందని, అదేవిధంగా దిగుబడి కూడా తక్కువగానే ఉంటుంది.సేంద్రియ వ్యవసాయం ఆహార ఉత్పత్తులతో ఆరోగ్యాలను కాపాడేందుకు ఉపయోగ పడుతుందన్నారు. రైతులు ఈ వ్యవసాయం దృష్టి సారించాలి.

ఇంటి కోసం బ్రౌన్‌రైస్...

అబ్దుల్లా రైతు పెద్దబావిగూడెం నార్కట్‌పల్లి



నాలుగెకరాల వ్యవసాయంలో మూడెకరాలు సాంబమసూరి రకం వరిని సాగు చేస్తున్నా. ఒక ఎకరంలో ఇంటి కోసం బ్రౌన్ రైస్ సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్నా. కుటుంబసభ్యులు ఆరోగ్యంగా ఉండాలంటే సేంద్రీయ పద్ధతి మేలు. సేంద్రియ వ్యవసాయానికి పెట్టుబడి కూడా తక్కువే.

ప్రజల పక్షాన అక్షరం నవతెలంగాణ

- క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజల పక్షాన అక్షరంగా నవతెలంగాణ దినపత్రిక నిలుస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో నవతెలంగాణ 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అక్షరమే ఆయుధంగా మలిచి అనేక కథనాలు అందించి అధికారులు, ప్రభుత్వాలలో చలనం తీసుకొస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా నిలిచి సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందే విషయంలో నవతెలంగాణ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారని చెప్పారు. అనేక విశ్లేషణాత్మక కథనాలు అందించి ప్రజల్లో ఒక మంచి గుర్తింపు పొందింది అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను వెలికి తీయడంలో నవతెలంగాణ శ్రమిస్తుందన్నారు. భవిష్యత్తులో మరెన్నో కథనాలు అందించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే కథనాల నుంచి ప్రజల మన్నలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ రిపోర్టర్ ఎండి అయూబ్, డివిజన్ ఇన్‌చార్జీ చాడా శ్రీనివాస్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-చండూరు

నిరుపేదల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం స్థానిక గాంధీజీ విద్యాలయంలో గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.గాంధీజీ ఫౌండేషన్ వారి పదమూడవ నెల నిరుపేదలకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్, గాంధీజీ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని తెలిపారు.నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, వెంకటేశ్వర్లు, రమేష్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

2025 నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న కాలనీ వాసులు

చిట్యాల: నూతన సంవత్సరం సందర్భంగా చిట్యాల లోని కెనరా బ్యాంక్ వెనుక ప్రియా నగర్ లో మంగళవారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు మహిళలు చిన్నారులు ఆటపాటలు నృత్యాలు అలరించాయి. 2024 కి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2025 స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి వేడుకలు నిర్వహించారు. కాలనీలోని వారు కేకును కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న వారు ఒకరికొకరు నూతన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇంటిముందు రంగవల్లులను అందంగా వేశారు. కార్యక్రమంలో రేగొండ చక్రమ్మ పంగ ఇంద్రకళ, ఎన్. పద్మ, ముద్దగోని లలిత, చంద్రగిరి సుగుణ, కమల, అనూష, లావణ్య, నవ్య, స్వాతి, ప్రత్యూష, చిన్నారులు కాలనీవాసులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో రవీందర్

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని వేద గ్రీస్ మినిస్ట్రీ చర్చి ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆ వేడుకలలో పాల్గొని మాట్లాడారు.అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అదేవిధంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. అంతకుముందు స్థానిక ఐశ్వర్య సాయి మందిరంలో పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల క్యాంప్ కార్యాలయంలో

క్లాక్‌టవర్ : నల్లగొండ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంవత్సరం మనకు చేదు జ్ఞాపకాలు మిగిలిచినప్పటికీ కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుంటుందన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ కేటీఆర్ పై పార్టీ నాయకులపై అక్రమంగా కేసులు బనాయించాలని చూస్తున్నారని తెలిపారు. కార్యకర్తలు ఎప్పటికప్పటికీ అప్రమత్తమై పార్టీ ఏ పిలుపు ఇచ్చినా సంఘటితంగా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. నూతన సంవత్సరంలో పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని అందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్యన ఉండి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు మనదేనని ప్రజలు కేసీఆర్ పట్ల,బీఆర్ఎస్ పట్ల సానుభూతితో ఉన్నారని, నాయకులు కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నూతన సంవత్సరంలో ప్రజలు నాయకులు, కార్యకర్తలు ఆయురా రోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు.వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర సందర్భంగా తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో రాష్ట్ర కల్లుగీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్యగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు చీర పంకజ్‌యాదవ్, బొర్ర సుధాకర్,జేఏసీ చైర్మెన్ జి.వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది మునగాల నారాయణరావు, సిరిగిరి వెంకటరెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,సింగం రామ్మోహన్, మైనంశ్రీనివాస్,మాజీ ఎంపీపీ కరీం పాషా, కంచనపల్లి రవీందర్‌రావు, సింగిల్ విండో చైర్మెన్లు వంగాల సహదేవరెడ్డి,దోటి శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్ మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, కౌన్సిలర్ మారగోని గణేష్ కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్‌ఖాద్రి, రంజిత్ గుండ్రెడ్డి యుగంధర్‌రెడ్డి, సింగం లక్ష్మి, పిన్నపరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్‌రెడ్డి, దండంపల్లి సత్తన్న, మెరుగుగోపి, సయ్యద్ జాఫర్,సింగిల్ విండో వైస్ చైర్మెన్, తవిటి కృష్ణ కందుల లక్ష్మయ్య మాజీ ఎంపీటీసీ, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, ఊట్కూరు సందీప్‌రెడ్డి,మాజీ సర్పంచులు, పొనుగోటి జనార్దన్‌రావు,కదారి కృష్ణయ్య, జి.జంగయ్య, కోట్ల జయపాల్‌రెడ్డి, ఊట్కూరు సునందరెడ్డి, పురుషోత్తం, ధర్వేశిపురం మాజీ చైర్మెన్ యాదగిరి, గంజి రాజేందర్ మిర్యాల స్వామి, హసన్‌సలీం, సూర మహేష్, పెరిక యాదయ్య,వీరమల్ల భాస్కర్, కంకణాల వెంకటరెడ్డి, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయన నాగార్జున, బొజ్జ సైదులు పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలి

- సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మిర్యాలగూడ రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందాల్సిన పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయూ కృషి చేస్తుందన్నారు. ఆపదలో ఉన్న కార్మికులను తోటి కార్మికులు ఆదుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, ఆ యూనియన్ అధ్యక్షులు కోమళ్ల నరసింహ, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి శ్రీనివాస్, ఎన్ బాబురావు, గోవింద్ గౌడ్, సైదులు, వేణు, నరసింహ, హనుమంతరావు, నగేష్ గౌడ్, రాజు, గోపి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పులిమేడు ఆశ్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల పులిమెడు ఆశ్రమంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. 41 రోజులపాటు అయ్యప్ప దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు ఎంతో ఆధ్యాత్మికంగా పూజలు భజనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పులిమేడు ఆశ్రమ స్వాములు ప్రతినిత్యము మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని అయ్యప్ప దీక్షలో యాత్రకు బయలుదేరినప్పుడు వివిధ పుణ్యక్షేత్రాల్లో చీరల పంపిణీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వీరి ప్రత్యేకత అని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమకు తోచినంతగా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ నియోజకవర్గ ప్రజలకు ఆదర్శంగా ఉండాలని వారన్నారు. అనంతరం కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక వార్డు ప్రజలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సిరిసంపదలతో తులతూగాలని తిరుపతిలో పూజలు చేయించి తెచ్చినటువంటి లడ్డు ప్రసాదాన్ని వార్డులోని గడపగడపకు అందజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని రెడ్డికాలనిలో ఇంటింటికీ క్యాలండర్..తిరుపతి లడ్డులు పంపిణీ చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి..డిసిసి కార్యదర్శి చిలుకూరు బాలు, పులి మేడు ఆశ్రమం ప్రధాన గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి. 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి. 27వ వార్డు ఇంచార్జ్ గొట్టిముక్కల లక్ష్మణ్ యాది రెడ్డి, డప్పు శ్రీనివాస్, కుప్పాల శ్రీనివాసరావు, పాలగడి రంగారావు, దేషిడి కిషోర్ రెడ్డి శ్రీనివాస్, తాళ్ల వెంకటరెడ్డి, యెర్నేని రామారావు, ఆంజనేయులు, శ్యాం సుందర్ రెడ్డి, రాజా, శివ.కొండల్.నరేందర్, శివకోటి శివ, రమేష్ గౌడ్, ఓంకార్ రెడ్డి.దినేష్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా రెడ్డి సంక్షేమ సంఘం



- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నిరుపేదలకు రెడ్డి సంక్షేమ సంఘం అన్నివేళలా అండగా నిలవాలని ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గతంలో కుల మతాలకు అతీతంగా సహాయం చేశారని అదే సంప్రదాయాన్ని ఇక ముందు కూడా కొనసాగించాలని సూచించారు. భవనం నిర్మాణం పూర్తి అయినాక మహిళలకు రైతులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు నిర్వహించాలని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతుల పైన రైతులకు శిక్షణ ఇప్పించాలని తెలిపారు. సంక్షేమ సంఘం భావన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులో తీసుకు రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శాగా జయలక్ష్మి జలంధర్ రెడ్డి, వంగాల నిరంజన్ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి నామిరెడ్డి యాదగిరిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కంచర్ల అనంతరెడ్డి అధ్యక్షులు అనుముల మధుసూదన్ రెడ్డి నాయకులు పాప చెన్నారెడ్డి, పాశం నరసింహారెడ్డి మన్నెం బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి నరసింహారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, ఎర్ర మాద వెంకట్ రెడ్డి, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుండి తొలగించాలి

నవతెలంగాణ-చండూరు



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుండి వైదొలగాలని సీపీఐ(ఎం) గట్టుప్పల్ మండల కార్యదర్శి , జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలకుసమన్యాయం జరగాలని, సామాజిక, ఆర్థిక, సంస్కృతిక రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనకేంద్రమంత్రి అమిత్‌షా అవహేళనగా మాట్లాడడం యావత్ దేశ ప్రజలందర్నీ అవమానపరచడమేనన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్న పేదవారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, కర్నాటి వెంకటేశం, పెదగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి, పసుపుల చెన్నయ్య, కర్నాటి యాదయ్య, బొబ్బల చంద్రయ్య, వడ్డేపల్లి లక్ష్మయ్య, దుబ్బాక శంకరయ్య, మొద్దు గాలయ్య, ఖమ్మం పెద్దయాదయ్య, రేవనపల్లి మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ వనాన్ని సందర్శించిన ట్రైకార్ చైర్మెన్

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నాగార్జున సాగర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బుద్ధవనాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ తేజావత్ బెల్లయ్యనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనం బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం బుద్ధ వనంలోని మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంని సందర్శించారు. వీరికి బుద్ధవనం ఓఎస్ డి సుధాన్ రెడ్డి బుద్ధ వనం ప్రత్యేకతలను వివరించారు. వీరి వెంట ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కేతావత్ నాగేశ్వర్ రావు, నియోజక వర్గ అధ్యక్షులు సపావత్ పాండు నాయక్, గిరిజన నాయకులు మేరావత్ మునినాయక్, హరినాయక్, రాజు సూరి నాయక్, లాలు నాయక్, నరేష్ నాయక్ బుద్ధవనం అధికారులు ఉన్నారు.

పీఆర్టీయూటీఎస్-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్



పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు పనిచే యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం అధ్యక్ష, కార్యదర్శులు వంటల ఆనంద్‌బాబు, చిక్కుల సుధాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జెల్ల రమేష్, పున్న శ్రీనివాస్, గుప్త ప్రభాకర్‌రెడ్డి, ప్రతినిధులు లగిశెట్టి సత్యనారాయణ, మారుపాక నర్సయ్య, ఓలేటి రాధాకృష్ణాచారి, మందడి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం స్థానిక ఐశ్వర్యసాయి మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ప్రతినిధులు తోనుపునూరి రాంబాబు తులసి, బండారు వేణుగోపాల్, దాచేపల్లి శ్రీనివాసు, దేవరశెట్టి మధుసూదన్, వలిశెట్టిభిక్షం, జుర్రిగల శ్రీనివాస్, నోముల గోవింద రాజులు, బాణాల రాంరెడ్డి, వలిశెట్టి స్వప్న పాల్గొన్నారు.

మర్రిగూడ: టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వి.వెంకటేశంగౌడ్‌తో కలిసి టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యయనం, అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో పనిచేస్తుందన్నారు. బాధ్యతలు హక్కులు రెండు ఉద్యమ నేత్రాలుగా భావిస్తూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నిరంతరం పాటుపడుతుందని అన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఆప్షనల్, జనరల్ హాలిడేస్ తో ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. డైరీ ఎంతో ఆకర్షణీయంగా విద్యాసంబంధమైన విషయాలు ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌తో మిళితమై ఉపాధ్యాయులకు సరైన సమాచారం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు,కోశాధికారి బండారు గోవర్ధన్, ఎన్ వెంకటయ్య, రజియుద్దీన్, విజయ, సబిత, కోమలి, అనురాధ, సూర్య కుమారి, లింగస్వామి, పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన చెరుకు లింగంగౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మండలంలోని శివన్నగూడ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

చందుపట్లలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించారు. శ్రీగోదా రంగనాథస్వామి వారికి విశేష పూజలు జరిగాయి. గ్రామంలోని భక్తులు మంగళహారతులు, తులసీదళాలతో పుష్పమాల కంకర్యంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్ రావు, కొప్పు సత్తయ్య, గోనే నరసింహారావు, మామిళ్ళ కృష్ణమూర్తి, కొల్లు సైదులు, టంగుటూరి సైదులు, గోదా భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ నూతన సంవత్సర సందర్భంగా వినూత్నంగా ముగ్గులపోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసింది. డిసెంబర్ 31 రాత్రి 7 గంటల నుండి జనవరి 1 ఉదయం 7 గంటల వరకు మీ ఇంటి ముందు మంచి ముగ్గు వేసి వాట్సాప్ సామాజికమాధ్యమం ద్వారా మాకు పంపితే ఉత్తమంగా ఉన్న వాటికి బహుమతులు ఇస్తామని ప్రకటించగా మహిళల నుండి మంచి స్పందన లభించిందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ 430 మంది ముగ్గులు వేసి వాట్సాప్ చేశారని, ఉత్తమంగా ఉన్న 40 ముగ్గులకు బహుమతులు అందజేశామని తెలిపారు. ఆంగ్ల సంవత్సరం మొదటి రోజున బహుమతి గెలుచుకోవటం సంతోషంగా ఉందని విజేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్‌సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవరనరేష్, కర్నాటి నరేష్, చిట్టిపోలు హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఆర్టీసీ బస్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని పాతర్ల పహాడ్ స్టేజి వద్ద బుధవారం చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మద్దిరాల మండలం గుమ్మడ వల్లి గ్రామానికి చెందిన కొంతం బిక్షమమ్మ ఆత్మకూర్ ఎస్ మండలం హాస్టల్లో చదువుకుంటున్న మనవరాలు వద్దకు వెళ్లి వస్తూ మండలములోని పాతర్ల పహాడ్ స్టేజి వద్ద ఉన్న చర్చికి వెళ్ళడానికి రోడ్ దాటుతుండగా సూర్యాపేట నుండి మహబూబాబాద్ వెళ్తున్న ఆర్టిసి బస్ మహిళను ఢీకొట్టింది. ఈ ఘటనలో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితురాలి కుమారుడు పురుషోత్తం ఫిర్యాదు మేరకు బస్ డ్రైవరుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

వాస్తవాలకు ప్రతిరూపం 'నవతెలంగాణ'

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్



వాస్తవాలను వెలికి తీయడంలో నవతెలంగాణ పత్రిక చాలా ముందుందని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని అవినీతి అక్రమాలు వెలుగు తీయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార సీతయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కోఆర్డినేటర్ కేఎల్ఎం ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ గార్లపాటి వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, నవతెలంగాణ రిపోర్టర్ సోమపంగు గణేష్, వుల్లోజు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరంలో.. కొత్త ఆశలు

- ఉద్యోగాలపై నిరుద్యోగుల గురి
- ఇందిరమ్మ ఇండ్లపై పేదల కోటి ఆశలు
- వేతన సవరణకు ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూపులు
- పదవులపై రాజకీయ నేతల సమీకరణాలు
- అంబరాన్నంటిన న్యూ ఇయర్ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

కోటి ఆశలతో 2025 కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాం. జిల్లాలో గత ఏడాది 2024లో ఎన్నో తీపి, చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. గతం ఓ జ్ఞాపకం.. వర్తమానం.. అనుభూతి. భవిష్యత్తుపై ఆసక్తి. ఈ మూడింటి కలయిక జీవితం. 2024 మాత్రం కొంతమందికి మధురాను భూతులు పంచితే మరి కొందరిని చేదు జ్ఞాపకాలు మిగిల్చింది. పాత సంవత్సరానికి గుడ్బై చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గడిపే ప్రతిసెకను ఎంతో విలువైనదిగా పరిగణించి ముందుకు సాగాలని నవతెలంగాణ కోరుకుంటుంది. గడిచిన ఏడాదిలో జిల్లాలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాజకీయాలలో కూడా పేను మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో పార్టీ మంచి జోష్ మీద ఉన్నది. కాగా బీఆర్ఎస్ పార్టీ పోటీ చేసిన రెండు చోట్ల ఓటమి చెందింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక సూర్యాపేట స్థానం తప్పితే మిగతా 11 చోట్ల ఓటమి చెందిన విషయం తెల్సిందే. ఈ క్రమంలో గడిచిన సంవత్సరం కాంగ్రెస్ పార్టీకి లాభదాయకంగా మారగా బీఆర్ఎస్ పార్టీకి తీవ్రంగా నష్టం జరిగింది. ఇక సీపీఐ(ఎం) జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయడంలో సఫలం అయింది. ఇటీవలే జిల్లా తృతీయ మహాసభలను విజయవంతంగా పూర్తి చేసుకొని మంచి జోషలో ఉంది. ఇక మల్లు నాగార్జున రెడ్డి మరోసారి జిల్లా కార్యదర్శి గా నియమితులై హ్యాట్రిక్ సాధించారు. జిల్లాలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ఇదిగాక ఇందిరమ్మ ఇళ్లపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. నూతన సంవత్సరంలోనైనా అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఈ సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాలపై నిరుద్యోగులు మరింతగా ఆశలు పెట్టుకున్నారు. ఇది గాక గత పది సంవత్సరాలుగా పదవులకోసం ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పోస్టుల పై గురి పెట్టారు. అదేవిధంగా ఈ



సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతులు వేడుకుంటున్నారు. ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కొత్త సంవత్సరం తమ ఆశలు, ఆశయాలు నెరవేరాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు. జాబ్ క్యాలెండర్ కోసం లక్షలాది మంది నిరుద్యోగులు, ఉన్నత విద్యా అభ్యసిస్తున్న విద్యార్థులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎలాగైనా సరే ఉద్యోగాలపై గురిపెట్టి వాటిని సాధించాలనే ఆశయం వారిలో నెలకొంది. ఉద్యోగులు వేతన సవరణ జరుగుతుందని ఇదిగాక బదిలీలు, ప్రమోషన్లు, పోస్టింగ్లు లాంటి వాటిపై ఆశలు పెట్టుకున్నారు. ఇక ఈ సంవత్సరంలో జరిగే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయాలని పలు పార్టీలకు చెందిన ఆశావహులు ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా స్థలం ఉన్నవారు ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలు, మహిళలు 2500, నిరుద్యోగ భృతి తదితర వాటి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సంవత్సరం ఎస్సారెస్పీ, మూసి, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు త్రివేణి సంగమంగా మారుతాయని రైతులు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ జిల్లాలో మంగళవారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు సందడి నెలకొంది. ఇక రాత్రి పూట మహిళలు ఇండ్ల వద్ద రంగు రంగుల ముగ్గులు వేశారు. అనేకచోట్ల నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్ కటింగ్‌లు జరిగాయి. మిఠాయి, స్వీట్ షాపులలో స్వీట్లు, కెకుల, కూల్ డ్రింక్స్, చికెన్ బిర్యాని ప్యాకేజీల కొనుగోలుతో జిల్లా పరంగా సందడి చోటు చేసుకుంది. అదేవిధంగా మద్యం దుకాణాలు కిటకిట లాడాయి. ఎక్కడ చూసినా కూడా రాత్రి వరకు కూడా నూతన సంవత్సర వేడుకల ఏర్పాట్ల సందడి కనిపించింది. కొన్నిచోట్ల యువత నృత్యాలు చేస్తూ న్యూ ఇయర్ని ఆస్వాదించారు. బుధవారం తెల్లవారు జాము వరకు కూడా కొన్ని ప్రాంతాల్లో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. కాగా జిల్లా వ్యాప్తంగా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సెక్యూరిటీ సిబ్బంది జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల్లో బస్టాండ్‌లు, రద్దీ ప్రాంతాలలో, దేవాలయాల వద్ద దర్శనం దృష్ట్యా ముందస్తుగా భద్రత పరిశీలన చేసి తగు చర్యలు తీసుకున్నారు.

ఇదిలావుండగా న్యూఇయర్ వేడుకలు సందర్భంగా చివ్వెంల మండలం, లక్ష్మి నాయక్ తండలో దారుణం చోటుచేసుకుంది. భూవివాదం నేపథ్యంలో ఓ వ్యక్తిని హత్య చేశారు. దారావత్ శేషు(35) అనే వ్యక్తిని.. దారావత్ దీపక్ హత్య అనే వ్యక్తి గొంతు కోసి కిరాతకంగా హత్య చేశాడు. వీరిద్దరూ అన్నదమ్ముల పిల్లలు కావడం గమనార్హం. అదేవిధంగా ఇంటి ముందు నిలుచున్న కటురి రాము అనే వ్యక్తిని నూతనకల్ పోలీసుల అత్యుత్సాహంతో విచక్షణారహితంగా చితకబాదిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులపై చర్యలు తీసుకోవాలని బాధితుడి తో పాటు కుటుంబ సభ్యులు బుధవారం నూతన్‌కల్ పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. రెండు అపశ్రుతులు మినహా జిల్లాలో ప్రశాంతంగా కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా ముగిశాయి.

వ్యక్తి దారుణ హత్య



- హత్య చేసిన సొంత బాబాయ్‌లు

నవతెలంగాణ-చివ్వెంల

భూవివాధంలో ఓ వ్యక్తిని దారుణంగా హత్యచేసిన ఘటన మండలంలోని లక్ష్మినాయక్ తండాలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లక్ష్మినాయక్ తండాకు చెందిన ధరావత్ శేషు(35) వ్యవసాయం చేస్తూ సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని అంబులెన్స్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం మృతుడు సూర్యాపేటలో డ్యూటీ దిగి, మోటార్ సైకిల్ పై ఇంటికి వస్తుండగా.. మార్గ మధ్యలో అర్ధరాత్రి 12 గంటల సమయములో లక్ష్మి నాయక్ తండా దగ్గరలోని ఎస్ఆర్ఎస్పీ కాల్వ బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి అక్కడ శేషు బాబాయి కుమారుడు ధరావత్ దీపక్ అతని స్నేహితులు ధరావత్ రాజేష్, ధరావత్ సురేశ్, జర్పుల ప్రవీణ్ కూర్చొని తాగుతూ అరుస్తున్నారు. మృతుడు శేషు మోటార్ సైకిల్ ఆపి అక్కడకు వెళ్ళాడు. గతంలో ఉన్న భూమి తగాదాలు మనసులో పెట్టుకొని నేరస్తుడు ధరావత్ దీపక్ మృతునితో పంచాయితీ పెట్టుకున్నాడు. తన స్కూటర్‌లో ఉన్న కత్తి తీసి దీపక్ శేషును పొడిచాడు. అక్కడ వున్న రాజేష్, సురేశ్, ప్రవీణ్‌లు దీపక్‌కు సహకరించారు. దీపక్ తన తండ్రి వెంకన్న, తల్లి సుజాతలను పిలువగా శేషు భయంతో పారిపోతుండగా దీపక్, అతని తండ్రి వెంకన్న, తల్లి సుజాతలు వెంబడించారు. శేషు భయంతో తండాలోని వాంకుడోత్ రంగా ఇంటి వెనుక ఉన్న గుడిసెలోకి వెళ్ళి దాచోకోగా.. దీపక్, అతని తండ్రి వెంకన్న, తల్లి సుజాతలు పట్టుకొని కత్తితో గొంతు కోసి, కడుపుల పొడిచి, మర్మంగాలు పిసికడంతో శేషు అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో అరుపులు విన్న శేషు భార్య లలిత వెళ్లేసరికి ఆమెను చూసి నిందితులు పారిపోయారు. మృతుని రెండో బాబాయి ధరావత్ శ్రీను ప్రోత్సాహంతో నేరస్తులు తన భర్తను కిరాతకంగా హత్య చేశారని మృతుని భార్య ధరావత్ లలిత చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుటుంభ సభ్యులకు నేరస్తులు ధరావత్ వెంకన్న, ధరావత్ శ్రీను కుటుంభాలకు 2017 నుండి భూమి పంచాయితీ నడుస్తున్నట్లు సీఐ రాజశేఖర్ పేర్కొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్‌తో విద్యారంగం బలోపేతం

- రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. రాములు

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వ విద్యారంగ బలోపేతం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీ ఎస్ యు టీ ఎఫ్ నిరంతరం పనిచేస్తుందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు అన్నారు. బుధవారం స్థానిక సంఘ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నూతన సంవత్సరంలో దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకునేందుకు పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి, పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, బి ఆడం , వి రమేష్, దీలాలు కే పాండురంగ చారి, ఆర్ శ్రీను, జి శోభ రాణి, బి ఆనంద్, ప్రవీణ్ కుమార్, కే సీనయ్య, రామకృష్ణ, ఎ సీనయ్య, వనమాలశ్రీనివాస్, ఏం చిత్తరంజన్ రెడ్డి , ఎన్ సైదా, ఎం యాదయ్య, ఎస్.కె సయ్యద్ హుస్సేన్ , కే రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

లచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటు



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి

కమ్యూనిస్టు సీనియర్ నాయకుడు నందిపాటి లచ్చయ్య మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ మండల కార్యదర్శి యాకూబ్ అన్నారు మండల పరిధిలో పొనుగోడు గ్రామంలో ఆయన అనారోగ్యంతో మృతి చెండటంతో ఆయన మృత దేహాన్ని సందర్శించి అనంతరం యాకుబ్ మాట్లడుతూ.. సీపీఐ(ఎం) పార్టీలో కీలక భూమిక పోషించారని అన్నారు. లచ్చయ్య ఉమ్మడి పొనుగోడు గ్రామపంచాయతీకి రెండుసార్లు వార్డు మెంబర్‌గా విజయం సాధించి అందే నరసయ్య సుందరి బసవయ్య గార్లకి కుడి భుజంగా ఉంటూ ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని మూడుసార్లు జైలు జీవితాన్ని గడిపిన మహోన్నతమైన వ్యక్తి లచ్చయ్య అని కొనియాడారు.లచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మండల కమిటీ సభ్యులు మట్టయ్య మండవ సైదులు రామ్ తిరుపయ్య ఎస్మ కేస్సార్ వెంకటరెడ్డి వెంకటప్పయ్య కుటుంబ సభ్యులు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సైదులు ఉన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట



మాజీ కౌన్సిలర్ కళ్ళెపెల్లి మహేశ్వరి దశరథ ఆధ్వర్యంలో సూర్యాపేట అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిభింభించే విధంగా రూపొందించిన నూతనసంవత్సర క్యాలెండర్‌ను బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, నాయకులు వై వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీను, జీడి బిక్షం, నాతి సవేందర్, సాగర్ రెడ్డి, కరుణ, ట్రస్మా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శేషగాని నరేష్ గౌడ్, గుడిమల్ల సంతోష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొండల్‌రెడ్డి, ఉప్పలయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-నూతనకల్

పెద్దింటి కొండల్ రెడ్డి, తొట్ల ఉప్పలయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల వారి స్థూపాల వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి మాట్లాడారు. పెద్దింటి కొండల్‌రెడ్డి విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐ యువజన దశలో డీవైఎఫ్ఐలో చురుకుగా పాల్గొనేవారన్నారు. సీపీఐ(ఎం) బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సామ వెంకట్ రెడ్డి తోట్ల లింగయ్య గ్రామ సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు బొజ్జ శ్రీను, బత్తుల తిరుమలేష్, కూసు సైదులు, గజ్జులు శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు యర్ర ఉప్పల్ రెడ్డి, సామ సురేందర్ రెడ్డి, ముండ్ల సంజీవ, జటంగి లింగయ్య, బాణాల వెంకట్ రెడ్డి, అచ్చయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-మునగాల



ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భవన నిర్మాణ కార్మికులకు మొదటి ప్రా ధాన్యత కల్పించాలని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్.కె దస్తగిరి డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అనేక నిర్మాణాలు గా విస్తున్న నిర్మాణరంగ కార్మికులకు సొంత గూడులేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భవన నిర్మాణ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 60 ఏండ్లు నిండిన ప్రతి కార్మికునికి రూ.6వేల పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం ఇచ్చిన మోటార్ సైకిల్ హామీని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని, వెల్ఫేర్‌బోర్డులో ఉన్న పెండింగ్ క్లెయిమ్‌లను తక్షణమే పరిష్కరించాలన్నారు. దళారులు విచ్చలవిడిగా ఇప్పిస్తున్న వెల్ఫేర్ బోర్డు బోగస్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగేంద్రబాబు, టౌన్ అధ్యక్షుడు అల్లినాగరాజు, సహాయ కార్యదర్శి కోల ఆంజనేయులు, సురభి రమేష్, ఎస్ కే జానీ పాషా, కనకయ్య, నరేష్, పుల్లారావు, పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పాత చెడు అలవాట్లు వదిలిపెట్టి నూతన సమాజ స్థాపన కొరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్ ,గంధం పాండు, కుడుముల రాంబాబు, గడ్డం యేసు తదితరులు పాల్గొన్నారు.

గాదరికి మాజీ జెడ్పీటీసీ శుభాకాంక్షలు

నవతెలంగాణ-అర్వపల్లి



నూతన సంవత్సర వేడుకను పురస్కరించుకొని మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిని, నల్లగొండ పట్టణంలో తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

భవన నిర్మాణ కార్మికునికి ఆర్థికసాయం



నవతెలంగాణ-గరిడేపల్లి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తురక చిన్న లింగయ్యకు ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్‌టిసి అనుబంధ సంస్థ గడ్డిపల్లి గ్రామానికి చెందిన సంఘం అధ్యక్షులు గుంజ నరసింహారావు, ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ మరియు సభ్యులు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గుంజా నరసింహారావు మాట్లాడుతూ తురక చిన్న లింగయ్య సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి తిరుగు ప్రయాణంలో ఒక్కసారి గేదెలు తగలడంతో కాలు విరిగినదని అతని కుటుంబం పోషణ కొరకు సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సైదులు, తురక శ్రీను ,పిట్టల అంజయ్య, ఎర్ర మాద విద్యాసాగర్, తురక పెద్ద లింగయ్య, షేక్ లాలు, శేఖర్, గుంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-మద్దిరాల



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పెద్ద ముప్పారంలోని వృద్ధాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద వృద్ధులకు పాలు, పండ్లు దుస్తులను నగతును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య యాదవ్, నాగెల్లి శ్రీనివాస్, నల్లాని సందీప్, తీగలి మల్లయ్య, వీరు నాయక్ పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు

- రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడ టౌన్

విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు అని, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకి అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించటం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడలోని ముస్లిం మైనార్టీ బాలికల పాఠశాలను కోదాడ శాసన సభ్యురాలు నల్లమాద పద్మావతి రెడ్డి, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఇక్కడికి రావటం జరిగిందన్నారు. తమ ప్రజాప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రతి నియోజకవర్గంలో రూ.200-300 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్కిల్ యూనివర్సిటీ తో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యత 100 శాతానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నూతన సంవత్సరం విద్యార్థులతో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందని, గత రాత్రి హుజూర్ నగర్ ఎస్ సి సంక్షేమ బాలుర పాఠశాల విద్యార్థులతో భోజనం చేసానని, ఉదయం హుజూర్ నగర్ సబ్ జైలు ఖైదీలను కలిసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నానన్ని అలాగే మధ్యాహ్నం మైనారిటీ బాలికల పాఠశాలకి వచ్చి విద్యార్థులతో ముఖాముఖీ అవుతు భోజనం చేయటం చాలా ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. రాష్టంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకి చెందిన 6 లక్షల మంది విద్యార్థుల సంక్షేమం కొరకు వారిలో విద్య ప్రమాణాలు, పోషకాలు పెంచేందుకు ప్రభుత్వం పై 600 కోట్ల భారం పడినా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి లబ్ది చేకూర్చేలా త్వరలో అందరికి సన్న బియ్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, పాఠశాలలకి పౌర సరఫరాల శాఖ ద్వారా సప్లై చేసిన బియ్యం నాణ్యత బాగుందని తెలిపారు. గుడిబండ కి చెందిన పదవ తరగతి



విద్యార్థిని ఆయేష సిద్దిక మాట్లాడుతూ ఈ పాఠశాలలో నేను ఐదవ తరగతిలో చేరినానని అప్పుడు ఉన్న చదువు, ఆహారంలో నాణ్యత కంటే ఇప్పుడు చాలా బాగుందని, ఉపాధ్యాయులు తమ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివిస్తున్నారని తెలిపింది. రాత్రి పాఠశాలలోకి దోమలు రాకుండా మెస్ డోర్లు, ఐఐటి, నీట్ లాంటి పరీక్షలకి సిద్ధం అయ్యేందుకు పుస్తకాలు, మినరల్ వాటర్ కొరకు ఆర్వో ప్లాంట్, డిజిటల్ క్లాస్ లకి ప్రొజెక్టర్ కావాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా మెస్ డోర్లకి రూ.2 లక్షలు, ఆర్వో ప్లాంట్‌కి రూ.2 లక్షలు, ఐఐటి నీట్ పరీక్షలకి బుక్స్, ప్రొజెక్టర్ మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

తదుపరి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పాఠశాలలో విద్యార్థులు ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు అందరు ఇంగ్లీష్‌లో మాట్లాడటం చాలా సంతోషం అని, అలాగే టీచర్స్ కూడా రాత్రి 9 వరకు ఉండి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవటం చాలా అభినందనీయమన్నారు. ఇంటర్, పదవ తరగతిలలో నూరు ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. తదుపరి రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నూతన సంవత్సరం విద్యార్థులతో జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పాఠశాలని ఇంటర్ నుండి డిగ్రీ వరకు అప్ గ్రేడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ సూర్యనారాయణ, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ వాజీద్, ఎంఈఓ సలీం షరీఫ్, ప్రిన్సిపల్ మాధురి శర్మ, ఆర్ఐ రాజేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ క్లబ్‌ను ఫ్యామిలీ క్లబ్‌గా మారుస్తాం

- పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



పబ్లిక్ క్లబ్బును ఫ్యామిలీ క్లబ్‌గా మారుస్తామని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో 2025 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర డైరీలను తయారు చేయించి సభ్యులకు అందజేస్తున్నమన్నారు. గత పాలకవర్గం నిర్వహణ లోపాలు వెలికి తీసి ఆడిట్ నిర్వహించి జనవరిలో కొత్త ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. గతంలో స్విమ్మింగ్ పూల్ శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలో వాటిని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ సహాయ కార్యదర్శి బొల్లె ద్దు దశరథ, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, సభ్యులు శనగాని రాంబాబు గౌడ్, పోలేబోయిన నరసయ్య యాదవ్, నిమ్మల వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్, గవ్వ కృష్ణారెడ్డి, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మారోజు వీరన్న జయంతి

- నివాళులర్పించిన సీపీయూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న

నవతెలంగాణ-తుంగతుర్తి



భౌగోళిక తెలంగాణ కాదు ప్రజాస్వామిక తెలంగాణ కావాలని దళిత బహుజనులను బలమైన సామాజిక, రాజకీయ, నిర్ణయాత్మక రాజ్యాధికార శక్తిగా మార్చడానికి తన శక్తినంతా ధారబోసిన వ్యక్తి మారోజు వీరన్న అని సీపీయూఎస్ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న అన్నారు. మారోజు వీరన్న 63వ జయంతి సందర్భంగా బుధవారం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో పార్టీ జిల్లా కార్యదర్శి మట్టపల్లి లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి హాజరై వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు తెలంగాణ మహాసభ ద్వారా దళితులను, బీసీలను, ఆదివాసీలను, మహిళలను, మైనార్టీలను ఐక్య పోరాటాల్లోకి తీసుకరావాలని సిద్ధాంతీకరించి హక్కుల సంఘాలను ఏర్పాటు చేసి మరీ సంఘ సేవకు ఊపిరిపోశారన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, దళిత ఉద్యమం, రిజర్వేషన్ పోరాట ఉద్యమాలలో, కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రిజర్వేషన్లను వ్యతిరేకించిన మండల్ శక్తులకు వ్యతిరేకంగా అణగారిన కులాలను సమీకరించేందుకు విద్యార్థి ఉద్యమ నేతగా తన వంతు కృషి చేసిన మహనీయుడు వీరన్న అన్నారు. సూర్యాపేట పట్టణంలో వేలాది మందితో తెలంగాణ రాష్ట్ర సదస్సు నిర్వహించి, ప్రత్యేక రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమానికి విత్తనాలు చల్లారని అన్నారు. మారోజు వీరన్న జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా వీరన్న అభిమానులు విద్యార్థులు మేధావులు కవులు కళాకారులు ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ.. మా వాడలో మా రాజ్యం లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మట్టపల్లి యాదయ్య, కార్యకర్తలు,వీరన్న సానుభూతిపరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

గురువారం | జనవరి 02, 2025 | www.navatelangana.com

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన బాసాని వీరయ్య ఇటీవల మరణించగా బుధవారం దశదినకర్మకు వచ్చిన హైదరాబాద్‌లో ఉన్న బంధుమిత్రుల ఆధ్వర్యంలో బాసాని వీరయ్య కుటుంబానికి రూ.17 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో దామెర్ల వీరయ్య,చెరుకు సింహాద్రి, అక్కెనపల్లి నర్సయ్య,పొన్నాల నర్సయ్య, అక్కెనపెల్లి నాగరాజు, దామెర్లఅశోక్, దామెర్ల సైదులు, నీలగిరి అంతయ్య ,నీలగిరి శ్రీను ,పొన్నాల భగత్‌సింగ్,దామెర్ల సతీష్ ,కన్నెబోయిన శ్రీనివాస్, అనంతుల వెంకన్న,బండి సతీష్,అక్కెనపెల్లి సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గోలనుకొండ గ్రామంలో ఇటీవల బాకీ ఉమా మరణించగా, విషయాన్ని తెలుసుకున్న, కొల్లూరు గ్రామానికి చెందిన ,కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి మృతు రాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. తక్షణ సహాయంగా 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గొలనుకొండ గ్రామస్తులు పాల్గొన్నారు.





పెద్ద అంబర్ పేట వద్ద ఐటీ టవర్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని పెద్ద అంబర్‌పేట జంక్షన్ సమీపంలో ఐటీటవర్ ఏర్పాటు చేయాలని సామాజిక ఉద్యమకారుడు కాంగ్రెస్ నేత మన్నే నర్సింహారెడ్డి బుధవారం భువనగిరి ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. నూతన సంవత్సర సందర్భంగా ఆయన ఎంపీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఐటీ టవర్ విజయవాడ హైవే పెద్ద అంబర్పేట్ జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రాంత అభివృద్ధికి విజయవాడ హైవే అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు.ఎంపీ సానుకూలంగా స్పందించి మాట్లాడారు.కలెక్టర్,ఐటీమినిస్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాకిటి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) ఎజెండా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పార్టీ పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు.బుధవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో అమరవీరుల స్మారక భవనంలో సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈప్రాంత రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీరు సమస్య తీరేవరకు సీపీఐ(ఎం) రైతాంగం పక్షాన ఉద్యమించాలన్నారు.ఇటీవల జరిగిన శాసనసభలో పెన్షన్ల విషయంపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించకపోవడం విచారకరమన్నారు.పెన్షన్ల పెంపు,పెండింగ్ పెన్షన్లపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజాసంఘాల నిర్మాణాలు చేపట్టాలన్నారు.గ్రామ సమస్యలపై పనిచేయాలన్నారు. సీపీ(ఎం),ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో సంక్రాంతి క్రీడలు నిర్వహించాలన్నారు.శ్రమదాన కార్యక్రమాలు చేపటాలన్నారు.ఆలిండియా పార్టీ విధానాన్ని అనుసరిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల విధానాన్ని రూపొందించుకోవాలన్నారు.పార్టీ విస్తరణకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి,మాటూరిబాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మల్లేపల్లి లలిత,మండల కార్యదర్శి దోడయాదిరెడ్డి,సీనియర్ నాయకులు సుర్కంటిశ్రీనివాస్‌రెడ్డి,తుమ్మలనర్సిరెడ్డి,పిట్ట రాములు,అయితరాజుగాలయ్య మండలకమిటీ సభ్యులు శివశెట్టిలాలయ్య,చింతకాయల నరింహ,చాడ నర్సింహ,సురివి కృష్ణమూర్తి,దౌలజంగయ్య,కేసిరెడ్డి యాదవరెడ్డి, బొమ్మగానిశంకరయ్య,వర్కాలచంద్రశేఖర్,రాచకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ దాడులను ఎదిరించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి

నవతెలంగాణ-వలిగొండరూరల్

దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగంపై, దళితులపై బీజేపీ చేస్తున్న దాడులను తిప్పికొడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు.బుధవారం మండలపరిధిలోని పులిగిల్ల గ్రామంలో రాజ్యాంగ రక్షణ దళితులపై దాడులను అరికట్టాలని, కేంద్రహోం మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో దళితులపై పెద్దఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు.మరొకవైపు భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజల ఆరాధ్యుడుగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ ఒక రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడడం దారుణమన్నారు.లౌకిక ప్రజాస్వామ్య దేశంలో కులం, మతం, దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయ లబ్ధిపొందేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని దళితులు బీసీలు అర్థం చేసుకోవాలని రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని కుట్ర చేస్తున్న బీజేపీ విధానాలపై ప్రజలు తిరగబడాలని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. దేశంలో అనేకమంది పేదలకు అనేక పోరాటాల ద్వారా సాధించుకుని ఉపాధిని కల్పిస్తున్న ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలు చేస్తుందన్నారు. వ్యవసాయ కూలీలకు సక్రమంగా పనులు కల్పించకుండా బడ్జెట్ కేటాయింపులు సరిపోయే విధంగా చేయకుండా కార్మికులను పనులకు దూరం చేసే కుట్రలను వ్యవసాయ కార్మికులు అర్థం చేసుకొని ఉపాధిహామీ చట్ట రక్షణ కోసం జరిగే పోరాటాల్లో పెద్దత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి భిక్షపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడువేముల నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు వేముల అమరేందర్, నాయకులు వేముల దావీద్,ఆనంద్,నర్సింహ, నరేష్, కుమార్,ప్రవీణ్, ప్రశాంత్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.





పెంచిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

నవతెలంగాణ-భువనగిరి

సివిల్ సప్లయి కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలిరేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెంచిన కూలిరేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు తమ ఎగుమతి దిగుమతి పనులను నిలిపివేసి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.ఈ సందర్భంగా మొదటి రోజు భువనగిరి గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు ఇమ్రాన్ మద్దత్తు తెలిపి మాట్లాడుతూ హమాలీ, స్వీపర్లకు కార్మికులకు రెండేండ్లకోసారి కూలి రేట్లు పెంచేందుకు గత ప్రభుత్వాలు జీవో విడుదల చేశాయన్నారు. దాని ప్రకారం జనవరి 2024 సంవత్సరం నుండి నూతన రేట్లు ఇవ్వాల్సి ఉందన్నారు.ఈ విషయమై తేదీ 4 10 2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ సమీక్షంలో చర్చలు జరిపి రేట్లు పెంచేందుకు ఒప్పందం జరిగిందన్నారు. 3 నెలలు పూర్తి కావస్తున్న నేటికీ జరిగిన ఒప్పందని అమలు చేయనందున సమ్మె అనివార్యమైందని తెలిపారు. జిల్లాలోని భువనగిరి, ఆలేరు, మోత్కూరు, చౌటుప్పల్ రామన్నపేట గోడౌన్ లలో సుమారు 100 మంది హమాలీలు, స్లీపర్లు పనిచేస్తున్నారని హమాలీల సమ్మెతో రేషన్ బియ్యం గోదాములకే పరిమితం అయ్యాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలీ యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిస్సంజగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య,పరుశరాములు, రాజు, స్వామి, నర్సింహ, నరేష్, స్వీపర్లు శాంతమ్మ అంజమ్మ శారద, శోభ పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలి

- సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

కాంగ్రెస్‌పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలుచేసి రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహించాలని సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ డిమాండ్‌చేశారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని మార్కెట్‌యార్డులో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపుమేరకు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ అమలుచేయాలని, స్థానికసంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు సాధన కోసం ఈ నెల 3న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 55శాతం ఉన్న బీసీ వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నం బాలరాజు, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, సిద్ధగోని శ్రీనివాస్‌గౌడ్, సుర్వీరాజు, లింగస్వామి, వినోద్‌గౌడ్, కారింగరాములుగౌడ్, మర్రి మహేందర్‌యాదవ్, గంగదేవి రమేశ్‌బాబు, నారి బాలరాజు, కవిడ నర్సింహ పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కూనూరు సాయికుమార్‌గౌడ్

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామంలో గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్‌గౌడ్ లక్షలాది రూపాయలు వెచ్చించి గ్రామంలోని ప్రధానమైన కూడలి ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలకు పాల్పడే వారికి భయం ఉంటుందని, ఏదైనా సంఘటన జరిగితే నిందితులను పట్టుకోడానికి వీలుంటుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సాయికుమార్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్మీ మహిళ కళాశాల తరలింపు ప్రజా ప్రతినిధుల అసమర్థతే కారణం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాల మండలం నుండి తరలిపోవడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల అసమర్థతే కారణమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఆ పార్టీ సభ్యులతో కలిసి కళాశాల భవనాన్ని పరిశీలించి మాట్లాడారు.2018 సంవత్సరంలో మహిళా ఆర్మీ కళాశాల కుదుర్చుకున్న రెంట్ అగ్రిమెంట్ ముగియడంతో రాత్రికి రాత్రే ఘట్కేసర్ మండల పరిధిలోని అంకుషాపూర్ విలేజీలో ప్రిన్స్టన్ కాలేజీ భవనంలోకి తరలించారని బయటకు చెప్పన్నా ఇందులో ప్రభుత్వ పెద్దల కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. రెంట్ అగ్రిమెంట్ ముగుస్తుండంతో అప్పుడున్న ఆర్మీ కాలేజీ ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ అన్నంపట్ల గ్రామంలో అగ్రికల్చర్ కాలేజీ బిల్డింగ్ యజమాని శ్రీనివాసరావుతో మాట్లాడి ఆర్మీ మహిళా కళాశాలను ఇక్కడికి షిఫ్ట్ చేస్తామని తెలిపారన్నారు. దీంతో కళాశాలలో కొద్ది మేరకు మరమ్మతులు చేపట్టాలని నాలుగునెలల కింద సూచించారన్నారు.దీంతో సుమారు 55 లక్షల రూపాయలు వెచ్చించి సదర్ కాలేజీ యాజమాన్యం ఖర్చు చేసిందన్నారు. పాండురంగ శర్మ బదిలీపై వెళ్లడంతో రెండు నెలలకు ప్రిన్సిపాల్‌గా వచ్చిన నిరూప, సోషల్ వెల్ఫేర్ గురుకుల డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రెటరీ శారద లు అన్నంపట్ల కాలేజీ బిల్డింగు పరిశీలనకు వచ్చి ప్రహరీ, ఇంకా ఇతరాత్ర పనులు కావాలని చెప్పి రాత్రికి రాత్రే ఘట్కేసర్ పరిధిలోని అంకుశాపూర్‌లోని ప్రిన్సిటన్ కాలేజీకి తరలించడం చూస్తుంటే దీని వెనకాల ఏదో కుట్ర దాగి ఉందన్నారు.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చొరవ చూపి తరలిపోయిన మహిళ ఆర్మీ కళాశాలను తిరిగి జిల్లాకు రప్పించాలని డిమాండ్ చేశారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి అన్నంపట్ల కాలేజీ భవనాన్ని పరిశీలించాలని కోరారు. రాష్ట్ర రాజధానికి చేరువలో ఉండి దినదినాభివృద్ధి చెందుతున్న యాదాద్రి భువనగిరి జిల్లాకు మరిన్ని విద్యాసంస్థలు రావాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థలను కాపాడుకోవాలని అందుకు ప్రభుత్వ పెద్దలు చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు ఓవల్దాస్ సతీష్, శ్రావణ్, శ్రీకాంత్, బాబా, తదితరులు పాల్గొన్నారు.





ముఖ్యమంత్రిని కలిసిన భువనగిరి ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నూతన సంవత్సరం సందర్భంగా సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎంను ఆయన సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని తెలిపారు.

నేడు పీఏసీఎస్ నూతన కార్యాలయ భవనం ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో పీఏసీఎస్ నూతన కార్యాలయ భవనాన్ని,రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఉదయం 11 గంటలకు గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు ప్రజలు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమం, విజయవంతం చేయాలని పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం మండలకేంద్రంలో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జమీరోద్దీన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ రామన్నపేట పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమిరోద్దీన్ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, నాయకులు గోదాస్ పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రేహాన్, మహమ్మద్ నాసర్, కోట సుధాకర్, మహమ్మద్ అక్రం, మోటి రమేష్, గురుకు శివ, మహమ్మద్ జానీ, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, లవణంసాయి, కందుల శివప్రసాద్, ముహమ్మద్ అజార్, రిజ్వాన్, గంగపురం శంకర్, మేడి శంకరయ్య, బొడ్డు శంకరయ్య, మేడి ధృవ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

- మృతుని బంధువుల రాస్తారోకో

నవతెలంగాణ-రామన్నపేట

యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలములోని దుబ్బాక గ్రామ కోళ్లఫామ్‌లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం(21) దుబ్బాక గ్రామంలోని బత్తుల రమేష్‌కు చెందిన కోళ్ల ఫారంలో పనిచేస్తున్నాడు.నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి భత్తుల రమేష్, అతని తండ్రి బిక్షమయ్య, బండరిరాములు, కొండగడప శివరాం అందరూ కలిసి రాత్రి 11 గంటల వరకు మద్యం సేవించారు.మద్యం తాగిన అనంతరం బండారి రాములను ఇంటిదగ్గర వదిలిపెట్టడానికి శివరాం బైక్‌పై తీసుకెళ్లారు. ఇంకా ఆలస్యమైన శివరాం రాకపోవడంతో రమేష్ శివరాంకు ఫోన్ చేయగా నాకు లేట్ అవుతుందనడంతో రమేష్ తండ్రి బిక్షమయ్య ఇద్దరు కలిసి కోళ్లఫారంలోనే పడుకున్నారు. తెల్లవారుజామున 4 గంటలకు కోళ్లకు నీళ్ల పెట్టడానికి రమేష్ లేచి చూడగా కొండగడప శివరాం నైలాన్‌తాడుతో కోళ్ల ఫారంలోని ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన రమేష్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బంధువుల రాస్తారోకో...

కొండగడప శివరాం ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని, అతని మృతి పట్ల మాకు అనుమానంగా ఉందని, న్యాయం చేయాలని, శివరాం బంధువులు భువనగిరి- చిట్యాల రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.సమగ్రంగా దర్యాప్తు చేపడతామని, నిందితులను తెలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి.మల్లయ్య హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు.



మాజీ ప్రధాని మన్మోహన్ ఘన నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైస్‌చైర్మెన్ పచ్చిమాట్ల మదర్, డైరెక్టర్ల తో కలిసి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. సంతాపం తెలియజేశారు. మన్మోహన్‌సింగ్ దేశ పరిరక్షణ కొరకు చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రెటరీ పద్మజ, సహాయ కార్యదర్శి సీహెచ్. దివ్య, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి జెల్ల పరమేశ్ యువసేన సాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం బేగంపేట గ్రామంలో చేనేత కుటుంబానికి చెందిన నల్లరుక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం వారి కుటుంబానికి బుధవారం జెల్ల పరమేష్ యువసేన ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, యువసేన సభ్యులు మొగులుగాని రాజు, కర్ణాకర్,నరేందర్, ప్రభాకర్,గణేష్, ప్రసాద్, భాస్కర్, కనకయ్య మధు, మనోహర్ నాగరాజు, కమలాకర్, నగేష్, భాస్కర్,దేవి నర్సింహులు, బాలు, జెల్ల బాలనర్సయ్య, గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు.



5 నుంచి జరిగే రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో జనవరి 5,6వతేదీన జరిగే రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు.సోమవారం జై కేసారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామ సమస్యల పరిష్కారం కోరుతూ రిలే నిరాహార దీక్షల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలపై రెండు రోజుల నిరాహార దీక్షలను గ్రామ ప్రజలు మద్దతు పలకాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కాలం కావస్తున్న ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.ఈ నిరాహార దీక్షలో గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కిష్టయ్య,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్ సిపిఎం సీనియర్ నాయకులు పులిపాటి నరహరి మండల కమిటీ సభ్యులు బోదాసు వెంకటేశం,డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాస్ నరేష్, నాయకులు పల్లె శివకుమార్, మాడగొని మారయ్య, రాగిరి యాదయ్య, వనం విజయ్‌కుమార్, ఎడ్ల నరసింహ, అన్నం రాముడు, రుద్రగోని మధు, పల్లె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు ప్రభుత్వమిచ్చిన హామీని నెరవేర్చాలి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు 6 రకాల గ్యారంటీల్లో భాగంగా గత ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ల కన్నా ఎక్కువ మొత్తంలో ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు ఇవ్వలేదని సీపీఐ(ఎం) పట్టణ నాయకులు తుమ్మల పద్మ, కోట్ల అశోక్‌రెడ్డి అన్నారు.బుధవారం నల్లగొండపరిధిలోని పానగల్ జోన్‌లోని 1,2వ వార్డుల్లో పెన్షన్లపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటరి మహిళలకు పెన్షన్లను ఇస్తామన్నారన్నారు. ప్రభుత్వం వృద్ధులకు రూ.4000, వికలాంగులకు రూ.6000 పెన్షన్ ఇస్తామని చెప్పినమాటను మర్చిపోయారన్నారు.బోదకాలు వచ్చిన వారికి కూడా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.దరఖాస్తు చేసుకొని మూడేండ్లవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయకపోవడం వలన వృద్ధులకు వృద్ధాప్యంలో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నా కొడుకులు, కూతుళ్లు పట్టించుకోని వారికి పింఛన్ రాక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.వితంతువులు భర్తలను కోల్పోయి కుటుంబాన్ని నడిపే దిక్కు లేక కూలినాలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వారికి పెన్షన్ వస్తే తోడ్పాటుగా ఉంటుందని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జనవరి 26 లోగా పెన్షన్లు వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ నాయకులు మైలయాదయ్య, గుండాలనరేష్, ఆకిటిలింగమ్మ, రుద్రక్షయాదయ్య,బాలయ్య, పిచ్చమ్మ, వెంకటయ్య, లింగమ్మ, భారతమ్మ,పద్మపిచ్చమ్మ వెంకటయ్య, నర్సింహ, ఎల్లయ్య, నాగమ్మ భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.




ఉచితంగా మందులు పంపిణీ

- మాజీ కౌన్సిలర్ ఎండీ సలీం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సేవ రైడర్స్ సహకారంతో జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినెలా బీపీ,.షుగర్ టాబ్లెట్లను ఉచితంగా పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని మాజీ కౌన్సిలర్ ఎండి.సలీం అన్నారు.బుధవారం పెద్దబండ సెంటర్‌లోని ఉదయ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ దగ్గర ప్రతినెలా ఒకటో తారీకు నాడు ఉచితంగా 35 మందికి బీపీ,షుగర్ మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బీపీ,షుగర్ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సింహ, బొజ్జ సైదులు,కోట సైదులు, పాక లింగయ్య బొజ్జ సైదులు, బచ్చలకూరి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమ్మెలో భాగంగా పట్టణంలో చేతులకు సంకెళ్లు వేసుకొని సమగ్రశిక్షా ఉద్యోగులు బుధవారం నిరసన తెలిపారు. 20 ఎండ్ల నుండి వెట్టి చాకిరికి గురవుతున్నామని,ఈ బానిస బతుకుల సంకెళ్లను ప్రభుత్వమే తీసివేసి తక్షణమే పేస్కేల్ అమలు చేస్తూ విద్యా శాఖలో విలీనం చేయాలని కోరారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మొల్గూరి కృష్ణ,బొమ్మగాని రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరిపి తమ డిమాండ్లకు పరిష్కారం చూపాలని కోరారు. దీక్షకు మద్దతుగా టీయూపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇరుగు శ్రీరాములు బత్తిని భాస్కర్, రాష్ట్ర నాయకులు పాపిరెడ్డి, మిర్యాల మురళీ, శ్రీనివాస్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎం.నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సావిత్రి , కోశాధికారి పుష్పలత, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి. వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి.రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, భిక్షమాచారి, మొయిజ్ ఖాన్, పరమేశ్, నాగభూషణం చారి, రహీం, పాండునాయక్, జానయ్య, చంద్రమౌళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

2025లో ప్రజలందరికీ మరింత మంచి జరగాలి

నవతెలంగాణ-నకిరేకల్

నియోజకవర్గ ప్రజలకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నకిరేకల్ పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో నియోజకవర్గ ప్రజలు మరింత సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకుని యువత తమ ఆశయ సాధనకై ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సోమ యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మార వెంకటరెడ్డి, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు గొర్ల వీరయ్య, రాచకొండ వెంకన్న, యానాల లింగారెడ్డి, గుర్రం గణేష్ , ఎస్‌కే అమీర్‌పాషా, నోముల కేశవరాజు, పేర్లకృష్ణ కాంత్, వంటల చేతన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జిల్లావ్యాప్తంగా 246 మంది పై కేసులు

- ప్రశాంతంగా డిసెంబర్ 31 వేడుకలు
- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- ఎస్పీ శరత్ చంద్రపవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31 మంగళవారం రాత్రి నల్లగొండ జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 246 మందిపై కేసులు నమోదైనట్టు ఎస్పీ శరత్ చంద్రపవార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు ప్రమాద రహిత, ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లక్ష్యంగా ప్రశాంతవాతావరణంలో డిసెంబర్ 31 వేడుకలు జరిగాయని ప్రకటించారు. నల్లగొండ జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ప్రజల భద్రత కొరకు ప్రమాదాల నివారణకు ప్రత్యేకచర్యలు చేపట్టామన్నారు. ప్రమాదరహిత అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లక్ష్యంగా గత మూడు రోజులుగా జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేలా కట్టుదిట్టమైన భద్రతపరమైన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 31 డిసెంబర్ నాటి అర్ధరాత్రి మద్యం తాగి వాహనాలు నడుపుతూ 246 పట్టుబడ్డారని, వీరందర్ని న్యాయస్థానం ముందు హాజరుపరచడం ద్వారా జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవడం అభినందనీయమని తెలిపారు.

భూదాన్‌పోచంపల్లిని సందర్శించిన కేంద్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మెన్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కేంద్ర ఎంఎస్ఎం ఈ మంత్రిత్వ శాఖ, ఖాదీ అండ్ గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మెన్ మనోజ్‌కుమార్ బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిని సందర్శించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం కింద ఇక్కడ నిర్వహింపబడుతున్న కళా పునర్వి సిల్క్ సారీస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించినేత కార్మికులు సంస్థలో చిటికీలు కట్టడాన్ని, డిజైన్లు వేయడాన్ని, మగ్గం నేయడాన్ని, చేనేత వస్త్రాలను, పరికరాలను పరిశీలించారు.కళాపునర్వి సాయిని సోదరుల కళానైపుణ్యాన్ని ప్రశంసించారు. సాయిని సోదరులు కాలా నైపుణ్యతను గూర్చి వివరించారు.ఆయన వెంట కాది, గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎస్. సుధాకర్, తదితరులు ఉన్నారు.



రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కమలాదేవి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నిజాం ం నవాబులకు ఎదురు నిలిచి , పోరాడిన వీరవనిత, తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు ఆరుట్ల కమలాదేవి అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గురువారం రైతాంగ పోరాట సమరయోధురాలు, మాజీ శాసనసభ్యులు ఆరుట్ల కమలాదేవి 24వ వర్ధంతిసభ గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సమావేశానికి ఆరుట్ల సుశీలదేవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోరిన వీరవనిత ఆరుట్ల కమలాదేవి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మోత్కూరి ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్ మైసయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ అరె మల్లేశం, కొల్లూరి రాజయ్య , చెక్క వెంకటేశు, మాటూరి జానమ్మ , చౌడబోయిన కనకయ్య, మావిడాల నరసింహులు, మొరిగాడి రమేష్ , పోతు ప్రవీణ్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి పోసబోయిన రవి పాల్గొన్నారు.



సివిల్ సప్లయ్ కార్మికులకు పెంచిన రేట్ల జీఓ విడుదలచేయాలని సమ్మె

నవతెలంగాణ-చౌటుప్పల్

సివిల్ సప్లయ్ కార్మికులకు పెంచిన రేట్ల జీఓను విడుదలచేయాలని డిమాండ్‌చేస్తూ బుధవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలోని గోదాం ముందు హమాలీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహించారు.సమ్మెకు మద్దతుగా సీపీఐ, ఏఐటీయుసీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి మాట్లాడారు. 2024 ఆగస్టులో సివిల్ సప్లయ్ హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదిరిన రేట్ల ఒప్పంద జీఓ విడుదల చేయాలని కోరారు. క్వింటాల్‌కు రూ.26 నుండి రూ.29కి పెరిగిన రేట్లు 2024 జనవరి నెల నుండి అమలుచేస్తూ ఏరియర్స్‌తో కలిపి చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, కార్మికులు శంకరయ్య, సైదులు, నరేశ్, ఈశ్వర్, లింగస్వామి, నర్సింహ, వెంకటయ్య, మల్లయ్య, శ్రీకాంత్, యాదయ్య, స్వామి, బాబు, సంజీవ పాల్గొన్నారు.

పీఎం కిసాన్ నిధి యోజన పథకం పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రధానమంత్రి నరేంద్రమోడీకి దేశంలోని రైతన్నల అభివృద్ధి కోసం, పీఎం కిసాన్‌నిధి యోజన పథకం ద్వారా ఏడాదికి 6 వేల రూపాయలను ,ప్రస్తుతం 10 వేల రూపాయలకు పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూమండలకేంద్రంలో బుధవారం బీజేపీ మండల ,పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ ,నంద గంగేష్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో ప్రజా అభివృద్ధి సంక్షేమపథకాలు ప్రవేశపెడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామిటికారి కృష్ణ, బందెల సుభాష్, భోగ శ్రీనివాస్, పూల హనుమంతు, రాజు, అర్చన, ఎ. రాజు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యం

నవతెలంగాణ-మోత్కూరు

రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యమని బీజేపీ మోత్కూర్ మండల అధ్యక్షుడు దీటి సందీప్ అన్నారు. రైతుల పెట్టుబడి సాయంగా పీఎం కిసాన్ కింద ఇస్తున్న రూ6 వేలను రూ.10వేలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు అప్పుల పాలు కాకుండా పెట్టుబడి సాయం అందించేందుకు ప్రధాని మోడీ పీఎం కిసాన్ స్కీం అమల్లోకి తెచ్చి రైతులకు ఏడాదికి రూ.6 వేలు ఇస్తున్నారని, దీంతో దేశంలో కోట్ల మంది రైతులకు ఆరేండేండ్లుగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతులకు మరింతగా చేయుతనివ్వాలన్న సంకల్పంతో ప్రధాని మోడీ పెట్టుబడి సాయాన్ని రూ.10 వేలకు పెంచారని, రైతుల అభివృద్ధి కోసం ఎంత చేసినా తక్కువేనని, ప్రధాని నిర్ణయం ఎంతో చారిత్రాత్మకమని కొనియాడారు.పెట్టుబడి సాయం పెంచడం పట్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముక్కెర్ల అంజయ్య మృతి చెందడంతో బుధవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామ కృష్ణారెడ్డి, ముక్కర్ల అంజయ్య మృతదేహానికి నివాళులర్పించారు. దహన సంస్కా రాల నిమిత్తం 10 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు వారి వెంట మాజీ సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, సీనియర్ నాయకులు గుండు యాదయ్య, దేవసరి రాములు, పనసరాములు, మాజీ కో ఆప్షన్ సభ్యులు అష్రఫ్ జానీ,మాజీ వార్డు సభ్యులు గణగాని యాద గిరి, ఎలుగు గంగ మల్లు, ఉదయ్ కుమార్‌రెడ్డి, అంజిరెడ్డి, ఎలుగు మచ్చగిరి, నాయిని ఉపేందర్ తదితరులు ఉన్నారు.



నకిరేకల్ వాసవి కపుల్స్ క్లబ్‌కు అవార్డు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ వాసవి కపుల్స్ క్లబ్‌కు బెస్ట్ పాజిటివ్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డు లభించింది.మంగళవారం రాత్రి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశంలో క్లబ్ గవర్నర్ చేతులమీదుగా క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్ కరుణ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా రీజియన్ చైర్మెన్ దేవరశెటిట సత్యనారాయణకు వైబ్రెట్ రీజియన్ చైర్‌పర్సన్ అవార్డు లభించింది. ఈ కార్యక్రమం లో వాసవి కపుల్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి,వీరవెల్లి రఘునాథ్ రాగ కవిత, కోశాధికారి బచ్చు శ్రీనివాస్ శ్రీదేవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు లభించాలి

- నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

2025 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖశాంతులు లభించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు. బుధవారం స్థానిక కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని కోరారు. విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలన్నారు. 2024 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2025 లోకి అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటూ మరోసారి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.




నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్, బూడిద బిక్షమయ్య, గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, నార్మల్ మాజీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గం పాడి, పంటలతో ,ఉపాధి అవకాశాలతో సస్యశ్యామలం కావాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, ఆర్థిక అభివృద్ధి చెందలని కోరుకున్నట్లు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి దాటగానే బాణాసంచా పేల్చి 225 సంవత్సరానికి స్వాగతం తెలిపారు. స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మాదక ద్రవ్యాలను దూరంగా ఉండాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని షీ టీం ఏఎస్ఐ మహమ్మద్ కలీముల్లా షరీఫ్ కోరారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఎన్సెస్పీ క్యాంపులో యువతకు మాదకద్రవ్యాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, అలా ఇస్తే తల్లిదండ్రులదే బాధ్యత అన్నారు. ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలన్నారు. చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, సరైన మార్గంలో నడిచే మంచిగా చదువుకొని ఉన్నతస్థానాలను అధిరోహించాలన్నారు.

సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి మండల కాంగ్రెస్ నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాక మల్లేష్‌యాదవ్, ఉప్పునూతల వెంకటేష్, ఏర్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జనవరి 02 2025 | www.navatelangana.com

నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బీర్ల



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పట్టణంలో నవతెలంగాణ యాదగిరిగుట్ట క్యాలెండర్‌ను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య నవతెలంగాణ వారధిగా నిలవాలన్నారు.శ్రమజీవుల పక్షాన నవతెలంగాణ నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,కాంగ్రెస్ నాయకులు దుంబాల వెంకటరెడ్డి,శిఖ ఉపేందర్ , కర్రె వీరయ్య ,రాంరెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు గడ్డమీది మాధవులు కౌన్సిలర్ బబ్బురి మౌనిక శ్రీధర్‌గౌడ్,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్,బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పాకలపాటి రాజు,నవ తెలంగాణ రిపోర్టర్లు పేరబోయిన నర్సింహులు, మహిపాల్,బూడిద చంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.

'పెయింటింగ్ వర్కర్లకు బీమా కల్పించాలి'



నవతెలంగాణ-మోతె

పెయింటింగ్ వర్కర్లకు బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పాల్గొని మాట్లాడుతూ ఎత్తైన భవనాలకు రంగులు తీర్చిదిద్దుతున్న సమయంలో కార్మికులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దోసపాటి శ్రీనివాస్ అధ్యక్షులుగా వాస లక్ష్మయ్య ఉపాధ్యక్షులుగా నవీల రవి కోశాధికారిగా తలారి ప్రసాద్, కార్యదర్శిగా కొండ లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా దగ్గుల లింగయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లచ్చుమల్ల నాగరాజు, కటారి వినోద్, గంటా రాంబాబు, గంట లక్ష్మణ్, అనంతుల నరేష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



- పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కమిటీ సమావేశం దుగ్గి వేణు అధ్యక్షతన జరిగింది.అనంతరం మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం నిరంతరం ప్రజా సమస్యలపై రాజీలని పోరాటాలు సాగిస్తుందన్నారు.తెలంగాణ ఏర్పడి దశాబ్దాకాల ముగిసిన ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.ఇండ్లు,ఇండ్ల స్థలాల కోసం ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో మోడీ ప్రజలపై నిత్యం బారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే రీతిగా పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూడడమే కాక అంబేద్కర్ వంటి మహనీయునిపై అనుచిత వ్యాఖ్యలు చేసే స్థాయికి దిగజారని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు,పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను, తుమ్మ కొమ్మ యోనా రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు,ఇందిరాల త్రివేణి,పాశం వెంకటనారాయణ,నకినబోయిన శంబయ్య,గణపవరపు శీను,శీలం వెంకన్న,మీసాల వీరబాబు,ముసిని శంబయ్య,పంగా వెంకటి, ఇంటి తిరపయ్య వెంకటేశ్వర్ నాయక్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పాతూరి శ్రీనివాసరావు కోరారు. బుధవారం మండలంలోని దిర్శంచర్ల గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రధాన వీధులలో గోడ రాతలు, తోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యుద్ధ ప్రతిపాదికన రైతుబంధు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న, నన్నెపంగ సైదులు, గురవయ్య మిరియాల శ్రీను, సట్టు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.





భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలివ్వాలి

నవతెలంగాణ-చండూరు

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12వేలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సీఐటీయూ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలేనివ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా వంద రోజులు పని చేసిన కుటుంబానికి రూ.12వేల స్కీంకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని కోరారు.వివిధ కారణాల వలన జాబు కార్డు లేని పరిస్థితి ఉన్నదని, దాని ఆధారంగానే లబ్దిదారులను ఎంపిక చేయడమనేది సరికాదన్నారు.ఈ ఆలోచనకు ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పి గ్రామసభలు నిర్వహించిభూమిలేని ప్రతి కూలిని,పేదలకు ఈ స్కీంకు ఎంపిక చేయాలని కోరారు.ఈ పథకంలో కేవలం ఉపాధికూలీలను మాత్రమే తీసుకుంటామనడం సరికాదన్నారు.రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు వ్యవసాయ కార్మికులు 40 లక్షల మంది ఉంటే కేవలం 15 లక్షల మందికి మాత్రమే ఈ పథకం వర్తింపచేస్తామనడం నిరుపేదలను ఈ చట్టానికి దూరం చేయడమేనన్నారు.గ్రామ,వార్డు సభలునిర్వహించి భూమి లేని వారిని గుర్తించి వారికి భూమి లేని కార్డు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలను సంవరించి గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీతకార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శిజెర్రిపోతులధనుంజయ, సీఐటీయూ సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కంచర్ల అంజయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బల్లెంస్వామి, గొర్రెల మేకలపెంపకందార్ల సంఘం నాయకులు ఈరటి వెంకటయ్య, రైతు సంఘం మండలనాయకులు కొత్తపల్లి నరసింహ, రజకసంఘం నాయకులు లక్ష్మయ్య, శాలివాహనసంఘం మండల నాయకులు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీ కార్మికులు సమ్మె



నవతెలంగాణ-ఆలేరుటౌన్

సివిల్ సప్లై హమాలీ కార్మికులు మండలకేంద్రంలో బుధవారం గోదాం వద్ద సమ్మెను ప్రారంభించారు. నాలుగు నెలల కింద జీవో ఒప్పందం 20 రూపాయల నుండి 29 రూపాయలు చేయాలని కోరుతూ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, జీవో అమలు చేయలేదని చెప్పారు.జీవోను విడుదల చేద్దామని 29 రూపాయలు ఇస్తామని చెప్పారని, జీవోను విడుదల చేయలేదని హమాలీ కార్మికులు వాపోయారు.అమాలీలకు ఈఎస్ఐ, పీఎఫ్ డిస్కోర్డు బోనస్ వర్తింపలేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులతో చెలగాటమాడుతున్నా మోడీ, ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనివేడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్,పి.శ్రీనివాస్,కె శ్రీనివాస్, పి.వెంకటయ్య,చంద్రయ్య, వెంకటేష్ చంద్రయ్య, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ ప్రభావిత కర్తలు న్యాయవాదులే



- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

సమాజాన్ని ప్రభావితం చేసే సత్తా న్యాయవాదులకు మాత్రమే ఉన్నదని స్వతంత్ర భారతావని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం న్యాయవాదులు పడిన ఆరాటం వారు చేసిన పోరాటం చరిత్రాత్మకమైనదని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి న్యాయవాదులను ప్రశంశించారు. బుధవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక సబ్ జైల్‌ను సందర్శించి ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక కోర్టులో గల బార్‌అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా న్యాయస్థానాల భవన సముదాయాల నిర్మాణం కొరకు ఇప్పటికే రెండు ఎకరాల 35 కుంటల ప్రభుత్వ భూమిని రామస్వామి గట్టు వద్ద న్యాయవాదుల అభ్యర్థన మేరకు కేటాయించామనీ, వారి అధ్యక్షులు సాముల రాంరెడ్డి అభ్యర్థన మేరకు త్వరలో మరొక ఎకరం స్థలాన్ని కూడా కేటాయించబోతున్నామని ఆయన తెలిపారు. ధాన్యం సన్న రకాలకు ఇప్పటికేరూ. 500ల బోనస్ ను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందనీ, ఒక్క గింజ కూడా వృధా కాకుండా ధాన్యం మొత్తం కొనుగోలు చేశామని తెలిపారు. హుజూర్ నగర్ తో పాటుగా రాష్ట్ర హైకోర్టు నూతన భవన సముదాయాలను నిర్మించ తలపెట్టామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, ఏ జి.పి.లు శ్రీనివాసుల రేణుకాదేవి, బానోతు సురేష్ కుమార్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నారపరాజు శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, ఎం.ఎస్. రాఘవరావు, ప్రదీప్తి, దీపిక, మీసాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం



- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం డీటీఎఫ్ నకిరేకల్ జోనల్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుతో ప్రభుత్వ విద్యా రంగం మరింత బలోపేతమై బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకులు, జిల్లా కార్యదర్శి ఎం నాగయ్య, జిల్లా పూర్వ అధ్యక్షులు విద్యాసాగర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతుల గోపాల్, ఈ. జగతి, ప్రతినిధులు పాల్గొన్నారు.

వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఆలేరు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఆలేరు షిరిడీ సాయిబాబా దేవాలయ ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్ పాల్గొని కేక కట్ చేసి సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అతనికి సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఐడియా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సరపు సంతోష్, కోశాధికారి కస్తూరి వెంకటేష్ ,ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, రామన్న , సలహాదారులు ఐత వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సముద్రాల శ్రీను, సభ్యులు తోట ప్రశాంత్ ,బిల్దే సంతోష్ ,కొత్త వీరేశం, జిల్లా ఆర్యవైశ్య సంగం కార్యదర్శి మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత.. అందరి బాధ్యత

- టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి

నవతెలంగాణ-కోదాడ టౌన్



రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత అని టీపీసీసీ చైర్మెన్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ వంగవీటి రామారావు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్‌లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో రవాణా శాఖ ఎంవిఐ జిలాని ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా పట్టణంలోని బిఎస్ఎన్ఎల్, బస్టాండ్ అడ్డాల టాక్సీ డ్రైవర్లకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలకు అజాగ్రత్త ఒక్కటే ప్రధాన కారణమని జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరగవు అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రోడ్డు భద్రత నిబంధనలను డ్రైవర్లు పాటించాలని సూచించారు. డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వహిస్తే తమ ప్రాణంతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోతాయని హెచ్చరించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం అతివేగం అజాగ్రత్త, ఓవర్ లోడ్ వంటివి ప్రమాదాలకు కారణం అవుతున్నాయన్నారు. కోదాడ మోటార్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని మాట్లాడుతూ ప్రతి వాహన డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జనవరి ఒకటి నుంచి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోస్స వాలను నిర్వహించి రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. జాతీయ రహదారిపై కోదాడ పరిధిలో ఎక్కడెక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆయన డ్రైవర్లకు వివరించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ఆనందంగా జీవించాలని సూచించారు పై అధికారుల ఆదేశాల మేరకు వాహనదారులకు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు భద్రత మహెూత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కోదాడ ఎం విఐ జిలాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేఎల్ఎన్ ప్రసాద్, లారీ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, బిఎస్ఎన్ఎల్ టాక్సీ అడ్డ అధ్యక్షులు గరిడేపల్లి రమేష్, కార్యదర్శి చేపల శీను, వైస్ చైర్మన్ వాసు, బస్టాండ్ టాక్సీ అడ్డ అధ్యక్షులు పల్లపు వెంకన్న, వైస్ చైర్మన్ ఉసిరికాయల సుబ్బయ్య, కార్యదర్శి ఇరుగు నిరంజన్, ఆయా టాక్సీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోతుగంటికి సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, భానుపురి సాహితీ వేదిక అధ్యక్షులు డా.పోతుగంటి వీరాచారిని బుధవారం హైదరాబాద్ నారాయణగూడలోని తాజ్ మహల్ హెూటల్లో ఘనంగా సన్మానించారు. మహిళలు ఇంకెన్నాళ్ళు ఈ ఘోరాలు అనే కవితా పఠనంతో పలువురిని ఆకట్టుకున్న వీరాచారిని పలువురు కవులు అభినందించారు. వి.డి.రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ వి.డి. రాజగోపాల్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్, కళారత్న, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ, తెరసం అధ్యక్షులు నాళేశ్వరం శంకరం, కవి, సినీ గేయ రచయిత, ఆంధ్రప్రదేశ్ నంది పురస్కార గ్రహీత సాదనాల వేంకటస్వామి నాయుడు, విమల సాహితీ సమితి అధ్యక్షులు జెల్ది విద్యాధర్ రావు, గజల్ క్వీన్ రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, ప్రముఖ కవి ఎ.యల్.కృష్ణారెడ్డి, కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు డా.రాధా కుసుమ, డా.రవీంద్ర బాబు అరవా పాల్గొన్నారు.

పశుపక్ష్యాదుల కోసం పండ్ల మొక్కలు

- క్లీన్ హోమ్- గ్రీన్‌హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



పర్యావరణ పరిరక్షణలో భాగంగా పశుపక్ష్యాదుల కోసం పండ్ల మొక్కలు ప్రతిరోజు కనీసం ఐదు పండ్ల మొక్కలు నాటాలని సంకల్పం చేసినట్లు క్లీన్ హోమ్-గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు పేర్కొన్నారు.బుధవారం 2025 నూతన సంవత్సరం సందర్భంగా నాగార్జున కళాశాల వాకర్స్ రోడ్ వెంబడి తైక్వాండో జిల్లా సెక్రెటరీ చింతకింది అనిల్‌కుమార్, కాట్నం ఆంజనేయులు, నాగార్జున డిగ్రీ కళాశాల లెక్చరర్ కోటయ్య సహకారంతో లక్ష్మయ్య, పదవి విరమణ పొందిన ఉద్యోగులతో కలిసి మామిడి మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా క్లీన్ హోమ్- గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మనుషులకు,కోతులకు, పక్షులకు, ఇతర జీవుల కోసం పండ్ల మొక్కలు నాటుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రావిరాల అంజయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.కనీసం ప్రతి ఒక్కరు ఒక మొక్క అయినా నాటి సంరక్షించాలన్నారు. వాతావరణ కాలుష్యాన్ని రూపుమాపడం కోసం అందరం నడుంబిగించాలని కోరినారు.

ఘనంగా వేణు సంకోజు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండకు చెందిన ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ ఉద్యమకవి వేణుసంకోజు జన్మదినోత్సవాన్ని సృజన సాహితీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వేణు సంకోజు మాట్లాడుతూ నిత్యం సాహిత్య స్పృహతో ఉన్నప్పుడే సమాజంలో విలువలు పరిరక్షించబడతాయన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వేణు సంకోజు నిర్వహించిన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్, సిలువేరు సాహితీ కళాపీఠం అధ్యక్షులు సిలువేరు లింగమూర్తి సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య ఈ సందర్భంగా వేణు సంకోజు దంపతులను ఘనంగా సన్మానించారు.

సాగర్ ఎడమ కాలువలో పడి ఇద్దరు గల్లంతు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ ఎడమ కాలువలో పడి ఇద్దరు గల్లంతైన సంఘటన బుధవారం సాయంత్రం మిర్యాలగూడ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం....ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్తీక్ మిశ్రా (24) విజయ్ గోస్వామి (25)తో పాటు మరో ఆరుగురు కలిసి మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం వహీరాబాద్ మేజర్ ఎడమ కాలువ వద్ద స్నానం చేసేందుకు బుధవారం సాయంత్రం వచ్చారు. మెట్లపై నిలుచున్నవారు ప్రమాదవశాత్తు కాలుజారి కార్తీక్ మిశ్ర నీళ్లలో మునుగుతుండగా విజయ్ గోస్వామి కాపాడేందుకు ప్రయత్నించి అతడు కూడా కాలువలో పడిపోయాడు. వీరిద్దరూ కాలువలో మునిగి గల్లంతు అయ్యారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై లోకేష్ సిబ్బందితో హుటాహుటిన సంఘటన చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీరు దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్ లో ఇంజనీర్ల గా పనిచేస్తున్నారని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రోడ్డు భద్రతలపై అవగాహన పెంచుకోవాలి



- ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవాలి
- జిల్లా రవాణా శాఖ అధికారి సాయికృష్ణ

నవతెలంగాణ-భువనగిరి

దేశ వ్యాప్తంగా జనవరి 1 నుండి 31 వరకు జరుపుకునే 'జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై -2025' అవగాహన పెంచుకొని, ప్రమాదాలు జరగకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ కోరారు. బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో లో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.డ్రైవర్ ఉద్యోగులు విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా, ప్రమాద తీవ్రత తగ్గించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో, యాదాద్రి భువనగిరి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల యాదగిరిగుట్ట కొండపైన ఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో ప్రాణ నష్టం జరుగకుండా ప్రమాద తీవ్రతను తగ్గించిన యాదగిరిగుట్ట డిపో డ్రైవర్ నర్సింహను అభినందించి శాలువాతో సత్కరించారు.యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల జరుగకుండా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు.అనంతరం ఆర్టీసీ సిబ్బందితో కలిసి 'జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025' స్టిక్కర్లను, బ్యానర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఇమ్రాన్, ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమానాయక్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, యాదగిరిగుట్ట డిపో డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కార్యాలయంలో వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పార్టీ పక్షాన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవిందు, జె.నరసింహ రావు, వీరబోయిన రవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, నాయకులు యాదగిరి, వీరయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్.శ్రీనివాస్ కోరారు బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాల ప్రారంభ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని కోరారు. సురక్షితంగా వాహనాలు నడిపేందుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. స్థానిక డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జనవరి నెలాఖరు వరకు జరిగే మాసోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు పాటించవలసిన నియమ, నిబంధనల గురించి వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ భారతిబాయి డ్రైవర్లకు ఏకాగ్రతతో బస్సు నడపాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పల్లె విందు హోటల్‌లో ఇంటి రుచులు

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్

నవ తెలంగాణ-సూర్యాపేట



మన ఇంటి రుచులను ప్రజలకు అందించేందుకు పల్లె విందు హోటల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. బుధవారం స్థానిక విద్యానగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె విందు (మా ఇంటి రుచులు) హోటల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహనగరాలు సైతం అందించలేని ఆహార పదార్థాలు, ప్రత్యేక రుచులను సూర్యాపేటలో అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రులు, జనావాసాల నడుమ చక్కటి వాతావరణంలో ఏర్పాటు చేసిన పల్లె విందు హెూటల్‌ను పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు చిప్పలపల్లి భవాని నాగార్జున మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలతో ఇంటి రుచులను అందించేందుకు పల్లె విందు హెూటల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 1104 ట్రాన్స్కో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, నాయకులు చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, గుడిసె శేఖర్, మీలా వంశీ, బెజగం ఫణి, రాచకొండ శ్రీనివాస్, నిర్వాహకులు నవీన్, వనపర్తి సురేష్, యాదగిరినాయుడు, వెంకటనారాయణ, సోమయ్య, తొట్ల వెంకన్న పాల్గొన్నారు.